
సంతృప్తిగా ఉన్నవారు సాధారణం గా చర్య తీసుకోరు. నిరాశతో చర్య తీసుకోవడం సులభం. సంతృప్తిగా ఉంటూనే చర్య తీసుకోవడమే అ సలైన నైపుణ్యం. ఆనందంలో, శాం తిలో, ఆ ప్రశాంతమైన అంతర్గత స్థితిలో మీరు సంతోషాన్ని పొందు తారు.సాధారణంగా దీనికి సమా ధానం ఉ ండదు. విజయానికి అనే క కారణాలు ఉ ంటాయి. మరియు విజయం కూడా ఏకపక్షంగా ఉం టుంది. రోల్స్ రాయిస్ లేదా బీఎం డబ్ల్యూ వంటి ఖరీదైన కారు యజ మాని విజయం సాధించాల్సిన అ వసరం లేదు. వారి జీవితంలో ఆ త్మవిశ్వాసం, మనశ్శాంతి మరియు సంతోషం ఉన్నాయా? ఇదే మీరు చూడాల్సింది.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 187 | శుక్రవారం | 08 మే 2026 | పేజీలు : 04 వెల ₹5



# తమిళనాట తర్జనభర్జన

## ప్రభుత్వ ఏర్పాటులో సాగుతోన్న ఉత్కంఠ

**మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్**

**టీవీకే పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి**

తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.



## విజయ్‌కి తోటినటుల మద్దతు

**గవర్నర్ తీరు రాజ్యాంగవిరుద్ధం**

**విజయ్‌కి కమల్ హాసన్, ప్రకాశ్ రాజ్, విశాల్ మద్దతు**

## 118 ఎమ్మెల్యేలతో అద్భుతాన్ని ఆవిష్కరిస్తాం

**తమిళనాట రాజకీయ అద్భుతం జరగబోతోంది**

**అన్నాడీఎంకే నేత అన్బళగన్ సంచలన వ్యాఖ్యలు**

# కీర్తికిరీటంలో క్రీడారంగం

## మేము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాము

## దాగివున్న మట్టిలో మాణిక్యాలను వెలికితీద్దాము



### ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ముందుకు

ఒలింపిక్స్లో రాణించాలనే లక్ష్యంతో క్రీడా పాలసీ

అత్యాధునిక హంగులతో గచ్చిబౌలి స్టేడియం

యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

02

ఆరోగ్యానికి, ఆత్మవిశ్వాసానికి, యువత భవితవ్యాని కి పునాదిగా నిలిచే అథ్లెటిక్స్లో రాణిస్తున్న క్రీడా కారులందరికీ ప్రపంచ అథ్లెటిక్స్ ది నోత్సవం' సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలి యజేశారు. క్రీడలను ప్రోత్సహిస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికితీయా ల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణం కోసం, దేశ భవిష్యత్ కోసం ప్రజాప్ర భుత్వం క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నదని స్పష్టం చేశారు.



# సంస్కరణలతో నవశకానికి నాంది

ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు, భూ వివాదాలకు శాశ్వత పరి ష్కారం

అదనపు ఎమ్మార్వోల నియామ కం,ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు

ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్:** ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమా నులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవె న్యూ, హౌ సింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులే టి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో తెలంగాణ ప్రభుత్వం పేదల జీ వితాల్లో శాశ్వత మార్పు తీసుకురా వాలనే లక్ష్యంతో ముందుకు సాగు తోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కు టుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు క ల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో

మిగతా 2 లో

# అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం

## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి

'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్‌బాబు



అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

## పదేళ్ల వాళ్ళ కన్నా రెండేళ్ల మేమే మిన్న

25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ

బీఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు

రైతులు ఆర్థానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

02





# జగజ్జేత మోదీ సభకు జనసమీకరణ కసరత్తు

10న సికింద్రాబాద్ సభ కోసం కమలనాథుల కసరత్తు

గద్వాల, కాగజ్‌నగర్, ఖమ్మం మంచిర్యాల, నుంచి రైళ్లు

03

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభను విజయవంతం చేసేందుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. భారీ జనసమీకరణకు సంబంధించి సమన్వయం కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులకు 33 జిల్లాల బాధ్యతలను అప్పగించారు.

# కరీంనగర్‌లో కయ్యం భగ్గుమన్న బిజెపి బృందం

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి బీజేపీ యత్నం

తంబాకులో డ్రగ్స్ కలిపి వాడడం వల్లే బండి తలపై జుట్టు ఊడిపోతోందన్న ఆయనవ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు ఆ పార్టీ కార్యకర్తలు

కౌశిక్‌రెడ్డిని గదిలోకి పంపి తలుపులు మూసిన గన్‌మెన్

ఆయన కారు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన కాషాయ శ్రేణులు

బీజేపీ కార్యాలయంపైకి దూసుకెళ్లినబీఆర్ఎస్ నాయకులు

లాఠీచార్జ్ చేసిన పోలీసులు.. ఇరు పార్టీల కార్యకర్తల అరెస్ట్

కౌశిక్‌రెడ్డిపై బీజేపీ కార్యకర్తల దాడిని ఖండించిన కేటీఆర్

వ్యక్తిగత దూషణలు చేస్తే తిప్పికొడతాం: రాంచందర్‌రావు





కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ కలుపుకొని తింటారని, అందుకే ఆయన తలపై వెంట్రుకలు ఊడిపోతున్నాయనే అనుమానాలున్నాయని.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో భగ్గుమన్న బీజేపీ శ్రేణులు ఆయనపై దాడికి యత్నించాయి.

# కీర్తికిరీటంలో క్రీడారంగం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయక త్వంలోని ప్రజాప్రభుత్వం ఇందిర మ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్ర మాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద పేద కుటుంబాల కు వారి సొంత స్థలాల్లో ఇళ్ల ని ర్మా ణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహా యం అందిస్తు న్నామని తెలిపారు. దాదాపు 4 ల క్షల ఇళ్లను మంజూరు చేసి, రా ష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీ కారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జి ల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం నాడు హౌ సింగ్ కార్పొ రేషన్ ప్రధాన కార్యాలయంలో ఉ మ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మం త్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మె ల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధి కారాలతో మంత్రి సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థాని క ప్రజాప్రతినిధులతో సమన్వయం తో వ్యవహరించాలని జిల్లా స్థాయి లో అధికారయంత్రాగమంతా సమ న్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతా య న్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ప థకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దఖలు పరి చామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతా ల్లో జమ అయిన లబ్ధిదారులం దరికీ తదుపరి విడతల బిల్లులన్ని టిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎ టువంటి అక్రమాలకు తావివ్వ కుం డా, పూర్తి పారదర్శకంగా జవాబు దారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయం లో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సే కరించి పూర్తి స్థాయిలో వినియో గించకుండా మిగిలి ఉన్న భూము ల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చా రు. గతంలో ఇందిరమ్మ




ఇండ్ల పథ కంలో ఇల్లు మంజురైనా వివిధ కా రణలతో నిర్మాణాలను పూర్తి చే యని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తె లిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూ ర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్ధిదారులు, ఉ న్నతాధికారుల మధ్య సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల ని ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల ని ర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉ న్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్ధి దారుల ఎంపికను పూర్తి చేయా ల ని, ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా చొరవ చూపా లని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. అర్హులైన పేద ల నే లబ్ధిదారులగా ఎంపిక చేయా ల న్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతా ల్లో రెవె న్యూ, రిజిస్ట్రేషన్ కార్యాల యాల కు నూతన భవనాలను ని ర్మించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, ఈ కార్యాలయాల న్నిటి ని ప్రజ లకు అందుబాటులో ఉండే ప్రదేశా ల్లో నెలకొల్పేలా జిల్లా కలెక్ట ర్లు చ ర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే లక్షకుపైగా జనాభా ఉన్న మండలాల్లో, అవ సరాని కి అనుగుణంగా, అదనంగా మరో తహశీల్దార్ ను నియమించ నున్నామని మంత్రి తెలిపారు. ఇందు కు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్ర తిపాదనలను సిద్ధం చేయాల న్నా రు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్నభూవి వాదాల సమస్యకు శాశ్వత పరి ష్కారం కో సం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గ మన్నారు. ఈ దిశలో మరింత వేగ వంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవె న్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవె న్యూ విభాగంలో అనేక సంస్కరణ లు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు వి స్తృతమైన అధికారాలు కల్పించా మన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారానికి కాకుండా, ఇతర ప్రయో జనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరి స్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చే యడంలో భాగంగా సర్వే, సెటిల్మెం ట్స్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమ లు చేస్తున్నామని మంత్రి పేర్కొ న్నారు. భూ రికార్డుల్లో పారదర్శక త, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కా రం చూపాలన్న సంకల్పంతో ము ఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభు త్వం కృషి చేస్తోందని మంత్రి పే ర్కొన్నారు. పేదలకు న్యాయం జరి గేలా వ్యవస్థను బలోపేతం చేస్తు న్నామని అన్నారు. ఈ సమావేశా ల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్, వాకాటి శ్రీహ రి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత

మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ముందుకు

ఒలింపిక్స్లో రాణించాలనే లక్ష్యంతో క్రీడా పాలసీ

అత్యాధునిక హంగులతో గచ్చిబౌలి స్టేడియం

యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఆరోగ్యానికి, ఆత్మవిశ్వాసానికి, యువత భవితవ్యానికి పునాదిగా నిలిచే అథ్లెటిక్స్లో రాణిస్తున్న క్రీడా కారులందరికీ ప్రపంచ అథ్లెటిక్స్ ది నోత్సవం' సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలి యజేశారు. క్రీడలను ప్రోత్సహిస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికితీయా ల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణం కోసం, దేశ భవిష్యత్ కోసం ప్రజాప్ర భుత్వం క్రీడా రంగానికి అత్యధికప్రా ధాన్యతనిస్తున్నదని స్పష్టం చేశారు. ఒలింపిక్స్లో రాణించాలనే లక్ష్యం తో ప్రజా ప్రభుత్వం క్రీడా పాలసీని తీసుకురావడమే కాకుండా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిన విష యాన్ని ప్రస్తావించారు.

## అత్యాధునిక హంగులతో గచ్చిబౌలి స్టేడియం

ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో గచ్చిబౌలి స్టేడియంను అత్యాధునికంగా తీ ర్చిదిద్దుతున్నట్టు సీఎం తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటే అథ్లెటిక్స్ ప్రతి మనిషిలోదాగి ఉన్నశక్తి సామర్థ్యాలను వెలి కితీస్తాయని, ఈ క్రీడలు శరీరాన్నిదృఢంగా, మనసును స్థిరంగా తీర్చిదిద్దుతాయని చెప్పారు. శారీరకంగా, మానసిక దృఢత్వ మే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల పెంచే అథ్లెటిక్స్ను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ ప్రపంచఅథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా, ఆరోగ్యంతోపాటు ఆత్మవిశ్వాసం, విజయా నికిదారితీసేప్రయాణాన్ని ప్రారంభిద్దామని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ, క్రీడాకారులు, క్రీడాభిమానులకు శుభాభినందనలు తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేలా.. తమిళనాడు గవర్నర్ తీరు!

ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారు

బీజేపీ హైకమాండ్ సూచనల మేరకే నిర్ణయాలు

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**ప్రజా దీవెన, హైదరాబాద్:** తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు... రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేలా ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. టీవీకే పార్టీకి అనుకూలంగా తమిళ ప్రజలు ఇచ్చిన తీర్పును ఆయన అగౌరవ పరుస్తున్నారని, రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మొత్తం 108 స్థానాల్లో గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆయన ప్రజాతీర్పును గౌరవించి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్న సూచనల మేరకే గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. తమిళనాడులో 59 సంవత్సరాల ద్రవిడ పార్టీల పాలనకు ఆ రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టారని, ఆ మార్పును అడ్డుకునేందుకు బీజేపీ గవర్నర్ వ్యవస్థను ఆయుధంగా వాడుకుంటోందని ఆరోపించారు. టీవీకే పార్టీకి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన తర్వాతా అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

## హల్దీ వాగులో మునిగి ముగ్గురు యువకుల దుర్మరణం

**సిద్దిపేట,మే7 :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) అనే ముగ్గురు స్నేహితులు బుధవారం నాడు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరయ్యారు. వివాహ వేడుక అనంతరం, గురువారం ఉదయం తిరుగు ప్రయాణంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం సమీపంలోని హల్దీ వాగు వద్దకు చేరుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. సరదాగా వాగులో ఈత కొట్టాలని నిర్ణయించు కున్నారు. వాగులోకి దిగిన ఈ ముగ్గురు స్నేహితులకు నీటి లోతుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గల్లంతైన యువకుల కోసం స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పోలీసులు మరియు గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులంతా ఒకే వయసు వారు (27 ఏళ్లు) కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే ఊరికి చెందిన ముగ్గురు యువకులు, అందులోనూ ప్రాణ స్నేహితులు ఇలా ఒకేసారి మృతి చెందడంతో నర్సాపూర్‌లో విషాదం నెలకొంది. పెళ్లికి వెళ్లి వస్తామని చెప్పిన కొడుకులు శవాలై రావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జలాశయాలు, వాగుల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రాణాంతకమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# చేపలవేటపై నిషేధంతో కొండెక్కిన ధరలు

**ప్రజా దీవెన, చెన్నై :** తమిళనాడు రాయపురం నియోజకవర్గంలోని కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌లో చేపల ధరలు రెండింతలు పెరగడంపై మాంసాహారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం చేపల వేట నిషేధం అమల్లో ఉన్నందు వల్ల సముద్ర గర్భంలోకి చేపల వేటకు మర పడవలు వెళ్లలేని పరిస్థితి. దీంతో రాయపురం, కాశిమేడు, పట్టిణంబాక్కం, కోవలం, నాగపట్టిణం, నాగూర్, పుదుకోట, రామనాథపురం, రామేశ్వరం తదితర సముద్రతీర జిల్లాల్లో వేల సంఖ్యలో మరపడవలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఇంధనంతో పనిచేయని చిన్న నాటు పడవలు, ఫైబర్ బోట్లలో చేపల వేటలో పాల్గొనేందుకు అనుమతించారు. ఈ పడవల్లో సముద్రంలోకి వెళుతున్న మత్స్యకారులు తమ వలల్లో చిక్కిన చేపలు, రొయ్యలు, పీతలతో తీరానికి చేరుకుని వేలం ద్వారా విక్రయిస్తున్నారు. దీంతో చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతుంటాయి. సముద్రంలోకి వెళ్లి కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో చేపలతో జాలర్లు తిరిగొచ్చారు. కిలో వంజరం రూ.1,500, బ్లాక్‌వవ్వాల్ రూ.1,200, వైట్‌వవ్వాల్ రూ.1,600, ఐవ్‌వవ్వాల్ రూ.1,900, పారై రూ.700, సంకర రూ.700, పీతలు రూ.600, రొయ్యలు రూ.500, టైగర్ రొయ్యలు రూ.1,400కు విక్రయించారు.

# అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు

అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి

'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు




**ప్రజా దీవెన, హైదరాబాద్:** అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల వాళ్ళ కన్నా రెండేళ్ల మేమే మిన్న

25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పన రుణమాఫీ

బీఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు

రైతులు ఆర్గానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**ప్రజా దీవెన, హనుమకొండ :** బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమానపరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమాఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణమాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబంధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

# కరీంనగర్‌లో కయ్యం భగ్గుమన్న బిజెపి బృందం

- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి బీజేపీ యత్నం
- తంబాకులో డ్రగ్స్ కలిపి వాడడం వల్లే బండి తలపై జుట్టు ఊడిపోతోందన్న ఆయనవ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు ఆ పార్టీ కార్యకర్తలు
- కౌశిక్‌రెడ్డిని గదిలోకి పంపి తలుపులు మూసిన గన్‌మెన్
- ఆయన కారు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన కాషాయ శ్రేణులు
- బీజేపీ కార్యాలయంపైకి దూసుకెళ్లినబీఆర్ఎస్ నాయకులు
- లాఠీచార్జ్ చేసిన పోలీసులు.. ఇరు పార్టీల కార్యకర్తల అరెస్ట్
- కౌశిక్‌రెడ్డిపై బీజేపీ కార్యకర్తల దాడిని ఖండించిన కేటీఆర్
- వ్యక్తిగత దూషణలు చేస్తే తిప్పికొడతాం: రాంచందర్‌రావు



**ప్రజా దీవెన, కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ కలుపుకొని తింటారని, అందుకే ఆయన తలపై వెంట్రుకలు ఊడిపోతున్నాయనే అనుమానాలున్నాయని.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో భగ్గుమన్న బీజేపీ శ్రేణులు ఆయనపై దాడికి యత్నించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన పాడి.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ వ్యక్తిగత దూషణలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్‌కు డ్రగ్స్ పరీక్ష చేయాలని అంటున్నారని.. సీఎం రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ కూడా డ్రగ్స్ పరీక్షలకు వస్తే కేటీఆర్ కూడా పరీక్షలు చేయించుకుంటారని అన్నారు. అసెంబ్లీలో 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపీలకూ డ్రగ్స్ పరీక్షలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల భద్రతపై అనుమానాలు ఉన్నాయన్న ఆయన.. తన కదలికలపై కూడా రెక్కీ నిర్వహిస్తున్నారని, సమయం వచ్చినపుడు వాటిని బయటపెడతానని పేర్కొన్నారు. కాగా.. బండి సంజయ్ మీద ఆయన చేసిన వ్యాఖ్యలతో భగ్గుమన్న బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి ప్రయత్నించారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే గన్‌మెన్ కౌశిక్‌రెడ్డిని, ఇతర నాయకులను గదిలోకి తీసుకువెళ్లి తలుపులు మూసేశారు. బీజేపీ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో ఉన్న కౌశిక్‌రెడ్డి కారుపై కర్రలతో దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. క్యాంపు కార్యాలయం కిటికీలు, పూలకుండీలు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలను అడ్డుకునేందుకు యత్నించినప్పటికీ సాధ్యం కాకపోవటంతో స్వల్పంగా లాఠీచార్జి చేశారు. బీజేపీ కార్పొరేటర్లు, కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేసి సీటీకి తరలించారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ బీజేపీ కార్యాలయం వైపు దూసుకుపోవటానికి ప్రయత్నించగా వారిని కూడా అరెస్టు చేశారు. రెండు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన దాడుల్లో ఒక బీఆర్ఎస్ కార్యకర్త గాయపడ్డాడు. గులాబీ శ్రేణులు బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సంజయ్ దిష్టిబొమ్మను తగులబెట్టారు. అనంతరం పోలీసులు కౌశిక్‌రెడ్డికి వాహనం సమకూర్చి, హుజూరాబాద్‌కు పంపించారు. ఎమ్మెల్యే, ఎంపీ కార్యాలయం, మంత్రి క్యాంప్ ఆఫీస్, డీసీసీ కార్యాలయాల వద్ద పికెట్లు ఏర్పాటు చేశారు. ఇక, కౌశిక్ రెడ్డిపై బీజేపీ శ్రేణుల దాడిని నిరసిస్తూ హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు తరలివచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీజేపీ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి క్యాంపు కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇరు పార్టీల శ్రేణులూ పరస్పరం కర్రలు, రాళ్లు విసురుకున్నాయి. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేశారు. అనంతరం బీజేపీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఖండించిన కేటీఆర్.. హెచ్చరించిన రాంచందర్‌రావు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలపై బండి సంజయ్ అనుచరుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పట్టపగలు గూండాల మాదిరిగా తమ పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయాల్లోకి ప్రవేశించి ఆఫీసును ధ్వంసం చేయడం దుర్మార్గ చర్య అని గురువారం 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. కళ్ళముందే వారు ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బ తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. అయితే.. తమ పార్టీ నాయకులపై ఎవరైనా వ్యక్తిగత దూషణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు హెచ్చరించారు. అసత్య ఆరోపణలను, వ్యక్తిగత దూషణలను తమ పార్టీ తగినవిధంగా తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 'సంజయ్‌కి తంబాకు, డ్రగ్స్ అలవాటు లేదని నిరూపించేందుకు మేం సిద్ధం.. దేవుడి సాక్షిగా కుటుంబసభ్యులతో వచ్చి ప్రమాణం చేసేందుకు సిద్ధం..మరి డ్రగ్స్ తీసుకోలేదని దేవుడి గుడి వద్దకు వచ్చి ప్రమాణం చేసే దమ్ము కేటీఆర్‌కు ఉందా?' అని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ సవాల్ చేశారు.



# టార్గెట్.. 2 లక్షల మంది

## 10న సికింద్రాబాద్ సభ కోసం కమలనాథుల కసరత్తు

### గద్వాల, కాగజ్‌నగర్, ఖమ్మం మంచిర్యాల, నుంచి రైళ్లు

**ప్రజా దీవెన, హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభను విజయవంతం చేసేందుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. భారీ జనసమీకరణకు సంబంధించి సమన్వయం కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులకు 33 జిల్లాల బాధ్యతలను అప్పగించారు. ఈ నెల 10న సభ జరిగే ఆదివారం సెలవు రోజు కావడంతో అంచనాకు మించి ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని బీజేపీ నేతల అంచనా. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో జనసమీకరణ లక్ష్యాలను నిర్దేశించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం 4 ప్రత్యేక రైళ్లు, పెద్దసంఖ్యలో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలను బుక్ చేసినట్లు సమాచారం. సిర్‌పూర్-కాగజ్‌నగర్, గద్వాల, మంచిర్యాల, ఖమ్మం జిల్లాల నుంచి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశారు. సభకు 2లక్షల మందిని సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు సమాచారం.

### ఏర్పాట్లు పరిశీలించిన కిషన్‌రెడ్డి

మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ నేతలతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ మైదానాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తెలంగాణలో వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. హెచ్‌ఐసీసీలో శంకుస్థాపనతో పాటు జహీరాబాద్‌లో పార్కు, వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్, జాతీయ రహదారులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 42 రైల్వేస్టేషన్‌లు, రామగుండం ఫర్టిలైజర్లకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాబోతుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ చెప్పారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సంస్కరణలతో నవశకానికి నాంది

### ఎండోమెంట్ మంత్రిగా ఇలానేనా వ్యాఖ్యానించేది

### మండిపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**ప్రజా దీవెన, హైదరాబాద్:** జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం హైదరాబాద్ లో రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంత బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమీషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమీషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్ లాగా మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

# మహిళా సంగాలకు సీతక్క శుభవార్త

### వడ్డీలేని రుణాలు 5 నుంచి పది లక్షలకు పెంపు

**ప్రజా దీవెన, హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. అప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు.మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు.

# బీసీల సమాధానమిచ్చిన తర్వాతే ప్రధాని తెలంగాణకు రావాలి

- లేదంటే పదిన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు చేపడతాం
- బీసీలను నమ్మించి మోసం చేస్తు న్న కేంద్రశీ
- ప్రధాని సమయం ఇస్తే అఖిలప క్షంతో కలుస్తాం
- ఇవ్వకపోయినా బీసీ కులగణన పై ప్రధాని స్పందిస్తే, వారి పర్యటన ను స్వాగతిస్తాం
- అఖిలపక్ష సమావేశంలో బీసీ సంఘాల నేతలు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గత 11 ఏళ్ల పాలనలో బిజెపి బీసీలకు వరగబెట్టింది ఏమీ లేదని, ముచ్చ టగా మూడోసారి ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ బీసీలకు చేసిన మేలు ఏమీ లేదని, పైగా దేశవ్యాప్తంగా జరిగే జాతి జ నగణలో బీసీ కులగణన చేపడతా మని చెప్పి, తీరా ఇప్పుడు కులగ నన చేయకుండా మోసం చేస్తున్నా రని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ ఐకాసా చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపిం చారు. ఈ సందర్భంగా ప్రధానికి అందించిన పది ప్రశ్నలను జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు విడుద ల చేశారు. ప్రధానికి బీసీల 10 ప్రశ్నలు ఇలా ఉ న్నాయి..జాతీయ జన గణనలో సమగ్ర కుల గణన చేపడుతామని ఏప్రిల్ ఒకటి 2025వ తేదీన ఢిల్లీ లో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఏమైంది. ఏప్రిల్ ఒకటి 2026వ రోజు నుండి దేశవ్యా ప్తం గా చేపడుతున్న మొదటి దశ కు టుంబాల లెక్కింపులో ఓబీసీ కు టుంబాలను ఎందుకు లెక్కించడం లేదు. మహిళా బిల్లులో ఓబీసీ మ హిళలకు సబ్ కోట ఎందుకు కల్పిం చడం లేదు. తెలంగాణ రాష్ట్ర అ సెంబ్లీలో బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ఏకగ్రీవ ఆమోదంతో చే సిన చట్టాన్ని గత సంవత్సరం కా లంగా ఆమోదించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు . దేశవ్యా ప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎందు కు ఎత్తివేయడం లేదని ప్రశ్నించా రు. అదే విధంగా మీ 11 సంవత్సరాల పరిపాలనలో దేశంలోని 80 కోట్ల మంది బీసీల సంక్షేమానికి ఎందు కు ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం లేదు. 54 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్ లో జనాభాలో 60 శాతం ఉన్న ఓబీసీల సంక్షేమా నికి రెండు వేల 400 కోట్ల నిధులు కేటాయిస్తే బీసీలు అభివృద్ధి చెంద డానికి ఎన్ని వేల సంవత్సరాలు ప డుతుంది. దేశంలో ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా రిజర్వేషన్ ఉ న్నది, చివరికి అగ్రవర్ణాలకు కూడా 10% ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో రిజ ర్వేషన్లు కల్పించిన మీరు ఓబీసీల కు జనాభా దామాషా ప్రకారం రిజ ర్వేషన్లు ఎందుకు పెంచడం లేదు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపె ట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజ ర్వేషన్లు ఎందుకు కల్పించడం లేద ని, మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా గత 11 సం వత్సరాలుగా ఎందుకు తొక్కి పెడు తున్నరని నిలదీశారు. పైన పేర్కొన్న ఈ ప్రశ్నలకు ప్రధాని నరేంద్ర మోడీ జవాబు చెప్పిన త ర్వాతనే తెలంగాణలో అడుగు పె ట్టాలని లేదంటే పదో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నియోజక వర్గ మండల కేంద్రాల్లో నల్లజెండా లతో నిరసన ర్యాలీలు చేపడుతా మని, హైదరాబాదులోని అమరవీ రుల స్థూపం వద్ద నిరసన తెలుపు తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్ల డించారు ఈ నెల 9వ తేదీన వి హ నుమంతరావు చేపట్టబోయే ఆమ రణ నిరాహార దీక్షకు బీసీ సంఘాల పూర్తి మద్దతు ఉంటుందని ఆయ న తెలిపారు. తెలంగాణ రాష్ట్రశీ కోసం శ్రీకాంత్ చారి బలిదానం చే సుకొని చరిత్రలో నిలిచిపోయా ర ని, తాను కూడా బీసీ కుల గణన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెం చడానికి 75 వయసులో ఆరోగ్యం బాగా లేకున్నా ఆమర నిరాదీక్ష చేపడుతున్నానని, బీసీల కడుపు కాలి, అన్యాయం జరుగుతూ ఉం టే చూస్తూ ఊరుకోలేకనే కఠిన మై న నిర్ణయం తీసుకున్నానని ప్ర భు త్వ సలహాదారులు వి హను మం తరావు వెల్లడించారు. ఓ బి సి ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ తరఫున 9 10 తేదీల్లో చేపట్టబోయే నిరసన కార్యక్రమాల లో కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణంగా పాల్గొంటామని షాద్ నగర్ శాస న సభ్యులు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రా ష్ట్ర చైర్మన్ ఈర్లపల్లి శంకర్ వెల్లడిం చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ఓబీసీలను లెక్కించకపోవడం అంటే దేశంలో ఓబీసీల అస్తిత్వాన్ని కనుమరుగు చేయడమేనని, రాజకీయ పార్టీల కు అతీతంగా ఓబీసీ కులగణన సాధన కోసం ఉద్యమాన్ని తీవ్రత చేయాలని, ఈనెల 10వ తేదీన చేపట్టబోయే నిరసన కార్య క్రమా లు ఢిల్లీకి వినిపించేలా కార్యాచ రణ రూపొందించాలని ఇందుకు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలిపారు ఇండియా పాకిస్తాన్ విభజించిన ట్టుగా తెలంగాణను విభజించారని బిజెపి ఎంపీ మాట్లాడితే, తెలంగా ణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించప రిచిన బిజెపి నేతలు ఎవరు దీనిని ఖండించకపోవడం చాలా దుర్మార్గ మన్నారు. ఇటు తెలంగాణకు, అటు ఓబీసీ లకు వ్యతిరేకమైన బిజెపి కి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, బీసీల తడాఖా ఏందో కేంద్ర ప్రభు త్వానికి రుచి చూపించాలని వారు తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకు లు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మా ట్లాడుతూ కేంద్రం బీసీల పట్ల పూ ర్తిగా వివక్షత ప్రదర్శిస్తుందని, బీసీ ల పేరు చెప్పుకుని పబ్బం గడిపే ప్రధాని బీసీలకు న్యాయం చేయ డంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు ఈ నెల 10 న తెలంగాణ రాష్ట్ర పర్యటన విచ్చే స్తున్న నరేంద్ర మోడీకి బీసీల సెగ ను వినిపించడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేద వర్గాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనా లని, వామపక్షాల తరఫున ఈ ప్రజాస్వామ్య ఆందోళనలో తాము పాలుపంచుకుంటామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో బీసీ జేఏసీ వ ర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుం దరం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అ ధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముది రాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీ య అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ ఉప్పు రి శేఖర్ సగర, బీసీ మహిళా సం ఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, టీజేఎస్ పార్టీ ప్ర ధాన కార్యదర్శి జస్వంత్ కుమార్, డెమొక్రటిక్ ఫ్రంట్ చైర్మన్ కోల జనా ర్దన్ గౌడ్, బూడిద మల్లికార్జున్ యాదవ్, పానుగంటి వి జయ్ గౌ డ్, గూడూరు భాస్కర్ మేరు, ఉద య్ నేత, విజయలక్ష్మి, ఆంజనే యులు సాగర్ తదితరులు పాల్గొ న్నారు.

# తమిళనాట తర్జనభర్జన

## గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ

### మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్

### టీవీకే పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి



**చెన్నై:** తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### విజయ్‌కు మద్దతుపై నేడు నిర్ణయం తీసుకుంటామన్న సీపీఐ, సీపీఎం, వీసీకే

అత్యధిక ఎమ్మెల్యేలు కలిగిన టీవీకే అధినేత విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని సీపీఐ, సీపీఎం, వీసీకే వేర్వేరుగా డిమాండ్ చేశాయి. టీవీకేకు మద్దతు ఇవ్వడంపై శుక్రవారం తగిన నిర్ణ యం తీసుకుంటామని ఆయా పార్టీల నేతలు గురువారం ప్రకటించారు. తమిళనాడులో అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను గవర్నర్ పాటించాలని సీపీఎం ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ డిమాండ్ చేశారు.

# బెంగాల్ అసెంబ్లీ రద్దు

### గవర్నర్ ఆర్ఎన్ రవి ఉత్తర్వులు

### రాజీనామాకు మమత ససేమిరా అనడంతో నిర్ణయం

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. రాజీనామా చేసేది లేదని ఇటీవల మమతా బెనర్జీ ప్రకటించారు. దీంతో ఈ చర్య అనివార్యమయ్యింది. లేకుంటే రాజ్యాంగ పరంగా చిక్కులు వచ్చేవి. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి కట్టబెట్టారు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్ఠాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య ప్రకటించారు. రోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు. బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి గురువారంతో ముగిసింది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

# కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పరిశీలకులు

### ముఖ్యమంత్రి అభ్యర్థిపై తర్జనభర్జనలు

**తిరువనంతపురం :** కేరళంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫలితాలు వెలువడి మూడు రోజులు గడిచినప్పటికీ.. సిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై స్పష్టత వెలువడలేదు. 140 మంది సభ్యులున్న కేరళం అసెంబ్లీలో యుడిఎఫ్ 102 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ 63 స్థానాలను గెలుచుకోగా, దాని మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) 22 స్థానాల్లో విజయం సాధించింది. కేరళం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో తన మొదటి శాసనసభ పక్ష సమావేశాన్ని తిరువనంతపురంలో గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వి.డి. సతీసన్, కె. సురేష్, దీప్‌దాస్ మున్షీ సహా పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులైన ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్‌లను కలిసేందుకు తిరువనంతపురం లోని తాజ్ హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి కె.సురేష్ మీడియాతో మాట్లాడారు. ఈ చర్చలు కాంగ్రెస్ హైకమాండ్ ప్రక్రియలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా, రాకపోయినా సిఎల్ పి నేతను ఎంపికే చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులను పంపుతుందని అన్నారు. ఇదే ప్రక్రియ కేరళలోనూ చేపట్టనున్నారని అన్నారు. హైకమాండ్ ఇద్దరు అత్యంత సీనియర్ నాయకులను, వర్కింగ్ కమిటీ సభ్యులను పరిశీలకులుగా నియమించిందని అ న్నారు. గతంలో కేరళ బాధ్యతలు చేపట్టిన, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉన్న సీనియర్ నేత ముకుల్ వాస్నిక్, ప్రస్తుతం ఏఐసీసీ కోశాధికారిగా ఉన్న అజయ్ మాకెన్లను పరిశీలకులుగా నియమించిందని అన్నారు. వారు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నారని అన్నారు. చర్చల అనంతరం హైకమాండ్‌కు ఒక నివేదికను పంపనున్నాని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా, హైకమాండ్ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత, ముఖ్యమంత్రి అభ్యర్థిపై తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

# 118 ఎమ్మెల్యేలతో అద్భుతాన్ని ఆవిష్కరిస్తాం

### తమిళనాట రాజకీయ అద్భుతం జరగబోతోంది.. అన్నాడీఎంకే నేత అన్బళగన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై, మే 7 :** తమ పార్టీ అధినేత ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) సారథ్యంలో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు తమ ఎమ్మెల్యేలంతా పుదుచ్చేరి రిసార్టులోనే బస చేస్తారని అన్నాడీఎంకే పుదుచ్చేరి కార్యదర్శి అన్బళగన్ ప్రకటించారు. గురువారం రాత్రి ఏడు గంటలకు పుదుచ్చేరి రిసార్టుకు వెళ్లిన పళనిస్వామికి.. ఎమ్మెల్యేలంతా 'కాబోయే సీఎంకు శుభాకాంక్షలు..' అంటూ స్వాగతం పలికారు. వారితో గంటకుపైగా మంతనాలు జరిపారు. 'మనకు అంతా మంచే జరుగుతుంది.. వేచి ఉండండి. అయితే మీడియాలో వచ్చినట్లుగా డీఎంకేతో పొత్తు ఉండదు' అని ఎడప్పాడి స్పష్టంచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత ఆయన వెళ్లిపోయారు. అనంతరం అన్బళగన్ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకునేందుకే పళనిస్వామి వచ్చారన్నారు. ఎమ్మెల్యేలు ఎన్నాళ్లు ఉంటారని అడుగగా.. తమ అధినేత నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు అందరూ ఇక్కడే ఉంటారని బదులిచ్చారు. అంతకుముందు రిసార్టులో ఎమ్మెల్యేలను పలకరించడానికి వచ్చిన అన్బళగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు రాజకీయాల్లో అద్భుతం జరగబోతోందని, 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో పళనిస్వామి త్వరలోనే గవర్నర్‌ను కలవబోతున్నారని తెలిపారు. చెన్నైలో ఎండలు అధికంగా ఉండటం వల్లే అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను పుదుచ్చేరి రిసార్ట్‌కు తరలించినట్లు చెప్పారు.



# విజయ్‌కి తోటినటుల మద్దతు

## గవర్నర్ తీరు రాజ్యాంగవిరుద్ధం

### విజయ్‌కి కమల్ హాసన్, ప్రకాశ్ రాజ్, విశాల్ మద్దతు

### ప్రజల నిర్ణయాన్ని తప్పక అంగీకరించాలి: ఖుష్బూ

**చెన్నై, మే 7 :** తమిళనాడులో టీవీకే అధినేత, నటుడు విజయ్‌కు మద్దతుగా సినీ తారలు గొంతు విప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను ఆహ్వానించాలని, కానీ గవర్నర్ చేయకపోవడాన్ని 'ఎక్స్' వేదికగా వారు నిరసించారు. అతి పెద్ద పార్టీగా అవతరించిన టీవీకే, విజయ్ పట్ల గవర్నర్ తీరు సరికాదని మక్కల్ నీదిమయ్యం అధినేత, నటుడు కమల్ హాసన్ అన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ఇకపై వ్యవహరిస్తామన్న డీఎంకే అధినేత స్టాలిన్ ప్రకటన ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనమని కమల్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ పార్టీకి పూర్తి హక్కు ఉన్నదని నటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. ఆ హక్కును తీసివేసేలా గవర్నర్ ప్రవర్తించడం సరికాదని పేర్కొన్నారు. తమిళనాడులో గవర్నర్ పాలన కాదు.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఉండాలని హీరో విశాల్ వ్యాఖ్యానించారు. టీవీకే పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ గవర్నర్ ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. తమిళనాడు బీజేపీ నేత, సినీ నటి ఖుష్బూ ఓ ప్రకటన చేస్తూ.. 'తమిళనాడు ప్రజలు టీవీకే నాయకుడు విజయ్‌ను తమ ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. మనం దానిని తప్పక అంగీకరించాలి' అని పేర్కొన్నారు.

# విజయ్ సర్కారు ఏర్పాటైతే 6 నెలల వరకు అడ్డుకోం!

### 6 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ అమలు చేస్తారని అనుకోవడం లేదు

### మహిళలకు రూ.2500 చొప్పున ఇవ్వడం చాలా కష్టం

### మాలాగా వెయ్యి ఇచ్చినా చాలు: స్టాలిన్



చెన్నై, మే 7 : టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తాము ఆరు నెలల వరకు అడ్డుకోబోమని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ప్రకటించారు. తమిళనాట రాజ్యాంగ సంక్షోభం రాకూడదనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. గురువారం ఆయన కొన్ని మీడియా సంస్థలతో మాట్లాడారు. "టీవీకే ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చగలదో వేచిచూస్తాం. పాఠశాల విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగించాలి. మహిళలకు నెలనెలా రూ.2,500 ఇస్తామన్న విజయ్ హామీ అమలు చాలా కష్టం. కనీసం మేం ఇచ్చినట్లుగా రూ.1000 పంపిణీ కొనసాగించాలి. టీవీకే ప్రకటించిన ఏటా ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం అమలు చేయగలరని నేనైతే భావించడంలేదు. ఒకవేళ అమలు చేయగలిగితే సంతోషిస్తాం" అని స్టాలిన్ పేర్కొన్నారు.

# 12న అసోంలో ప్రభుత్వ ఏర్పాటు

**గౌహతి :** అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడోసారి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతోపాటు, పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత ముఖ్యమంత్రలు, డిప్యూటీ సిఎంలు హాజరుకానున్నారు. గౌహతిలోని ఖానాపారాలోని వెటర్నరీ ఫీల్డ్ అంటే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. కాగా, సిఎంగా మూడోసారి హిమంతబిశ్వ శర్మ ప్రయాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రం నుంచి పరిశీలకుడిగా జెపి నడ్డాను బిజెపి అధిష్టానం నియమించింది. ఇప్పటికే హిమంతబిశ్వశర్మ తన సిఎం పదవికి రాజీనామా చేశారు.

# పంజాబ్‌లో ఈడీ సోదాలు

### కిందకు విసిరేసిన రెండు నోట్ల కట్టల బ్యాగులు

### కారులో వచ్చిన డ్రైవర్ వాటితో పరార్



**చండీఘఢ్ :** పంజాబ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో.. రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను కిందకు విసిరేశారు. ఆ తర్వాత ఓ వాహనంలో అక్కడికి వచ్చిన డ్రైవర్ ఆ బ్యాగులు తీసుకుని పరారయ్యాడు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశం అయింది. గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లో భూవినియోగ అనుమతుల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నితిన్ గోహల్‌కు, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు ఓఎస్డీగా ఉన్న రజబీర్ ఘుమాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి పంజాబ్, చండీగఢ్ లలోని పలువురు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన భవనాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు గురువారం సోదాలు చేశారు. ఈ క్రమంలోనే మొహాలీలోని ఖరార్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లోకి అధికారులు చేరుకోగానే.. అక్కడినుంచి రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను ఎవరో కిందకి విసిరేశారు. అదే సమయంలో ఓ వాహనంపై వచ్చిన డ్రైవర్ వాటిని తీసుకొని అక్కడినుంచి పరారయ్యాడు. నోట్ల కట్టలతో ఉన్న బ్యాగు దృశ్యాలను ఎవరో సోషల్ మీడియాలో షేర్ చేయగా.. తాజాగా అది వైరల్ అవుతోంది. అయితే ఈ ఘటనను ఈడీ అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు.

# గవర్నర్‌కు నిరసన సెగ

### లోక్‌భవన్ ఎదుట టీవీకే శ్రేణుల ఆందోళన

### ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ని ఆహ్వానించాలని డిమాండ్

### నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు



**చెన్నై, మే 7 :** తమిళనాడులో టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అనుమతించకపోవడంపై వివిధ రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తమ పార్టీ అధినేత విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ అనుమతించాలని డిమాండ్ చేస్తూ టీవీకే శ్రేణులు గురువారం లోక్‌భవన్ ఎదుట ఆందోళన నిర్వహించాయి. కాంగ్రె స్ సభ్యులు సహా 112 మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉందంటూ జాబితాను సమర్పించినా.. ఇప్పటి వరకూ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించలేదని ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అందుకే విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించడం లేదని ఆరోపించారు. కాగా, విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే వరకు తాము చెన్నైలోనే ఉంటామని తిరుప్పూర్ జిల్లా నుంచి వచ్చిన ఆందోళనకారులు తెలిపారు. మెరీనా బీచ్ వద్ద కూడా టీవీకే శ్రేణులు ఆందోళన చేపట్టేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. దీంతో లోక్‌భవన్‌తోపాటు, మెరీనా వద్ద కూడా పోలీసులు భారీగా మోహరించారు. కాగా, ప్రభుత్వ ఏర్పాటు కోసం తమిళనాడు ప్రజలు తమ కు అవకాశం ఇస్తే.. డీఎంకే-అన్నాడీఎంకే దానిని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని టీవీకే నేత అరుణ్‌రాజ్ మండిపడ్డారు. గురువారం ప్రభుత్వ ఏర్పాటు కోసం ఐయూఎంఎల్ పార్టీని మద్దతు కోరిన ఆయన అనంతరం మాట్లాడుతూ.. ఇన్నాళ్లు శత్రువులుగా న టించిన డీఎంకే-అన్నాడీఎంకే అధికారం కోసం ఎంత కు తెగించాయో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.

### గవర్నర్ తీరు అప్రజాస్వామికం: కాంగ్రెస్

శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్న టీవీకే పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకుండా గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ రాజ్యాంగానికి విరుద్ధంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సెల్వపెరుంతగై మండిపడ్డారు. గవర్నర్ తీరును ఖండిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ధాన్యం అ క్రమాలపై కలెక్టరేట్ ముట్టడి తధ్యం

## నల్లగొండ మాజీఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆగ్రహం



**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ నియోజకవర్గ రైతులు ఎదుర్కొం టున్న సమస్యలపై మాజీ శాసనస భ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువా రం ఆయన ఆర్జాలబావి, దండం పల్లి, ఎస్ఎల్బీసీ ప్రాంతాల్లోని ధా న్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మి కంగా సందర్శించి రైతుల సమస్య లను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును వెల్లగక్కుతూ నెలరోజులు గడిచినా ధాన్యం తూకం వేయడం లేదని, కొనుగోలు ప్రక్రియ నత్తనడ కన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తాకు 42 కిలోల 700 గ్రాముల తూకం వేయడం ద్వారా రైతులను నష్టపరుస్తున్నారని, ప్రతి బస్తాపై రూ.3 వరకు మామూల్లు వ సూలు చేస్తున్నారని ఆరోపించా రు. తూకం పూర్తయిన వెంటనే ట్ర క్ షీట్లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని, దిగుమతి సమయంలో మళ్లీ ట్రక్ షీట్లు మార్పించమంటూ మిల్లర్లు ఒత్తిడి తెస్తున్నారని రైతు లు వివరించారు. రైతుల సమస్యలను విన్న అనంత రం కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడు తూ "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు పండించిన ప్రతి గింజను గౌర వంగా కొనుగోలు చేశామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారు లు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను తీ వ్రంగా మోసం చేస్తున్నారన్నారు. తూకాల్లో మోసం, లంచాలు, తమ కు అనుకూలమైన వారికే ప్రాధాన్యత ఇవన్నీ రైతు కష్టాన్ని దోచుకునే చర్యలే" అని మండిపడ్డారు. 50 రో జులు గడిచినా సగం ధాన్యం కూ డా సేకరణ పూర్తికాకపోవడం ప్ర భుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నా రు. జిల్లా ఉన్నతాధికారులు వెంట నే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల ధాన్యా న్ని ఎలాంటి కొర్రీలు లేకుండా వెం టనే కొ నుగోలు చేయాలలేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హె చ్చరించారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పా ర్టీ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్య క్షులు భువనగిరి దేవేందర్, మండ ల అధ్యక్షులు దేపవెంకట్ రెడ్డి, నా రబోయిన బిక్షం, తుమ్మల లింగ స్వామి, బొజ్జ వెంకన్న, మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, దండంపల్లి సత్త య్య, వజ్జ శీను, బడుపుల శంకర్, తవిటి కృష్ణ, కందుల లక్ష్మయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, ఉప్పల ముర ళి, దండంపల్లి సర్పంచ్ మల్లేబోయి న బుచ్చిరాజు, మాజీ సర్పంచులు అల్లి వెంకన్న, నారబోయిన నరసిం హ, పనస శ్రీను, బొడ్డుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిటిలకు పోలీసు అంశాలపై శిక్షణ

## ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో కృషి చేయాలి : నరసింహ ఎస్పి



**సూర్యాపేట, ప్రజాదీవెన :** నూతనంగా నియమితులైన డిప్యూటీ తాసిల్దార్లకు పోలీసు అంశాలపై శిక్షణ లో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం డిప్యూటీ తాసిల్దారులు ఈరోజు ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ గారిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ గారు డిప్యూటీ తాసిల్దారులకు సలహాలు సూచనలు తెలియజేశారు, వారం రోజులపాటు పోలీస్ అంశాలపై, చట్టాలపై, పోలీసులతో కలిసి పని చేయడం పై వారం రోజుల శిక్షణ ఉంటుందని ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విధుల నిర్వహణపై పట్టు సాధించాలని కోరారు. మానవతా దృక్పథం అలవాటు చేసుకోవాలి, సంఘటనలు ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి, చట్టాన్ని - నిబంధనలను అమలు చేయడంలో నిష్పక్షపాతంగా ఉండాలి, బాధితుల పక్షాన పని చేయాలని కోరారు. తప్పులను మోసాలను ఉపేక్షించకూడదని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో కృషి చేయాలి, మండల స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు తాసిల్దార్లకు ఉంటాయి వీటిని అమలు చేయడంలో నైపుణ్యం సాధించాలి అన్నారు. సమస్యలు సృష్టించే వ్యక్తులను మళ్లీ నేరాలకు పాల్పడతారు అనే అనుమానం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయడం, 144 సెక్షన్ అమలు చేయడం లాంటి జ్యుడీషియల్ అధికారాలు ఉంటాయి వీటిని పోలీస్ శాఖ సమన్వయంతో అమలు చేయాల్సి ఉంటుంది అని తెలిపారు. భూ చట్టాలు, భూమి బదలాయింపులు అంశాలపై అవగాహన పెంచుకోవాలి. భూతగాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజా జీవనాలకు ఆటంకం కలిగే విషయాల్లో సమన్వయంతో పనిచేయాలి పోలీసులతో భాగస్వామ్యంగా ఉండాలి అని సూచించారు.

# ఎస్ఎస్సీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం పెర్క కొండారం జడ్పి స్కూల్ లో ఎస్ఎస్సి లో పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నూక నాగలక్ష్మి-జానయ్య , ఉపసర్పంచ్ పెరుమాండ్ల సునిత,స్కూల్ చైర్మన్ చర్లపల్లి మంగమ్మ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి,పాఠశాల హెచ్ ఎం మందుల సైదులు ఉపాధ్యాయులు వై. లింగారెడ్డి,యాదగిరి, ఎస్.కే. అల్లాఉద్దీన్, భైరబోయిన వెంకటేషం, పంచాయితీ సెక్రటరీ లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి నజరానా.. రైతుకు జరిమానా..?

## కాంగ్రెస్ పాలనపై హ రీశ్ రావు నిప్పులు



**ప్రజా దీవెన, చౌటుప్పల్:** ఏసీ రూ ముల్లో కూర్చుని అబద్ధాలు చెప్పే ఉత్తమ్ కుమార్ రెడ్డి గల్లీకి వచ్చి రైతుల గోస వినాలని, సీఎం రేవం త్ రెడ్డి పాలన ఢిల్లీకి కప్పం కట్టేం దుకు తప్ప, రైతులను ఆదుకోవ డానికి పనికిరావడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్ రావు తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. యాదాద్రి భువ నగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని సందర్శించిన ఆయన, నెల రోజులుగా కల్లాల్లోనే పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలను స్వయం గా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడిన కీలక అంశాలు ఆయన మాట ల్లోనే... రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం దారుణంగా విఫలమైం ది. వడ్ల కుప్పల మీదనే రైతులు గుండె ఆగి చనిపోతున్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు. మంచిర్యాలలో ముగ్గురు, న ల్గొండలో ఒక రైతు ప్రాణాలు కో ల్పోయారు. ఇంకెంత మంది బలైతే ఈ ప్రభుత్వానికి సోయి వస్తుంది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏసీ రూముల్లో కూర్చుని అంతా బా గుందని ప్రెస్ మీట్లు పెడుతు న్నా రు. 24 రోజులుగా వడ్లు అమ్ము కో లేక రైతులు ఇక్కడే రోడ్డున పడ్డా రు. ఉత్తమ్ గారూ మీ జిల్లాలోని చౌటుప్పల్ మార్కెట్‌కు వచ్చి చూ స్తే ఇక్కడి దయనీయ స్థితి కనిపిస్తుంది. మేము వస్తున్నామని తెలి యగానే హడావుడిగా లారీలు పం పడం మీ చేతగానితనానికి నిదర్శ నం.



"తరుగు పెడితే తోలు తీస్తా" అని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి, ఇప్పుడు బస్తాకు 3 కిలోల కోత పెడుతుంటే ఎవరి తోలు తీస్తారో చె ప్పాలి. మార్కెట్ లో తరుగు, మి ల్లులో కోత.. అడుగడుగునా రైతు ను దోచుకుంటున్న ఈ దళారీ వ్య వస్థను ఎందుకు అరికట్టడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టి, యూరియాపై నిషేధం విధించి, రుణమాఫీ పూర్తి చేయకుండా 'వారోత్సవాలు' జరు పుకోవడం సిగ్గుచేటు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా యూరి యా అమ్మకాలపై ఆంక్షలు విధించి వ్యవసాయాన్ని కుదేలు చేస్తున్నా రు.ల

అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉ న్నందున, వెంటనే సరిపడా లారీ లు, గన్నీ బ్యాగులు పంపి ధాన్యం సేకరించాలి. మిల్లుల వద్ద జరుగు తున్న కోతలను అరికట్టి, రైతులకు మద్దతు ధర అందేలా చూడాలి.

జొన్నలు, మొక్కజొన్నలు అమ్మిన రైతులకు నెలలు గడుస్తున్నా పైస లు రాలేదు. వెంటనే చెల్లింపులు జ రపాలి. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని దండగ చేస్తోంది. రైతుల ప క్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదని హెచ్చరించారు.

# ఒరిజినల్ చలాన్లు మా దగ్గరే బకాయిలు చెల్లించినప్పటికీ

## లైసెన్సు తమక దక్కలేదంటూ బాధితుల ఆవేదన



**ప్రజా దీవెన, కోదాడ:** ఎక్సైజ్ వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయంటూ బాధితులు షాకుమూరి కేశవరావు మిర్యాల నాగేశ్వరరావు ఆవేదన వ్యకసమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త సయ్యద్ బాబా మాట్లాడుతూ బార్ లైసెన్స్ బదిలీ వ్యవహారం కోదాడలో సంచలనంగా మారింది. ప్రభుత్వానికి చెల్లించవలసిన పాత బకాయిలు లక్షల రూపాయలు చెల్లించినప్పటికీ లైసెన్స్ తమకు దక్కలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎక్సైజ్ శాఖపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనలో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. కోదాడ పట్టణానికి చెందిన శాఖమూరి కేశవరావు, మిర్యాల నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్‌లోని ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారని. వారికి జరిగిన అన్యాయాన్ని వివరంగా తెలియజేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రూ.85 లక్షల ఒప్పందం... రూ.42 లక్షలు చెల్లింపు సూర్యాపేట జిల్లా మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ అనిత పేరిట ఉన్న 'శ్రీ చెన్నకేశవ బార్ ఽ రెస్టారెంట్' లైసెన్స్ కొనుగోలు కోసం ఈ ఏడాది జనవరిలో రూ.85 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం ప్రభుత్వానికి ఉన్న బకాయిలను తీర్చేందుకు మార్చి నెలలో ఎస్‌బీఐ చలానా ద్వారా రూ.42 లక్షలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఈ చెల్లింపులకు సంబంధించిన ఒరిజినల్ చలాన్లు వారి వద్దే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే చోట కొత్త బార్‌కు అనుమతులు ఎలా? ఇచ్చారు ప్రశ్నార్థకంగా మిగిలిందని తెలిపారు లైసెన్స్ బాధితుల పేరుపైకి మారుతుందని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా ట్విస్ట్ చోటుచేసుకుంది. అదే ప్రదేశంలో 'న్యూ సాయి స్వగత్ బార్ ఽ రెస్టారెంట్' పేరుతో కొత్తవారికి లైసెన్స్ జారీ చేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. "ఒరిజినల్ చలాన్లు మా దగ్గరే ఉన్నాయి. అవి లేకుండా అధికారులు ఎలా లైసెన్స్ మంజూరు చేశారు?" అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమావేశంలో శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 15 రోజుల సమ్మర్ క్యాంప్

**శాలిగౌరారం:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు శాలిగౌరారం మండలం వల్లాలలోని తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు 15 రోజుల సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ తెలిపారు. ఈ క్యాంప్ మే 11 నుండి, మే 25 వరకు కొనసాగనుంది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తరగతులు జరుగుతాయి. విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేస్తారు. క్యాంప్‌లో ఆటలు, డ్యాన్స్, క్లాసికల్ డ్యాన్స్, స్కెచ్, క్రాఫ్ట్, మ్యూజిక్, డ్రాయింగ్ తదితర నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఎవరైనా ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వల్లాల మోడల్ స్కూల్ లో సంప్రదించాలని సూచించారు.

# క్షణికావేశాలతో నేరాలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవు: జిల్లా ఎస్పీ



**ప్రజా దీవెన, కోదాడ:** పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జరిగిన మహిళ హత్యకు సంబంధించి ఘటన స్థలాన్ని గురువారం కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఇన్స్పెక్టర్ శివశంకర్ పోలీస్ అధికారులతో కలిసి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పరిశీలించారు. సంఘటన జరిగిన చోట దుకాణదారులను ఆరా తీశారు, సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రిమాండ్ కు తరలించాలని తెలిపారు, జైలు శిక్ష పడేలా దర్యాప్తు చేసి సాక్షులను బాధితులను విచారించి నేరాభియోగ పత్రాలను కోర్టుకు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలు ఉంటే సమరయస్యంగా పరిష్కరించుకోవాలని క్షణికావేశంతో తప్పులు చేసిన వివాదాలకు పాల్పడిన నేరాలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, కేసుల్లో సాంకేతికతతో వేగవంతమైన దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడేవారు ఎంతటి వారైనా పోలీస్ శాఖ ఉపేక్షించమని చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్పీ గారు వెంట స్థానిక డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, ఎస్సై సుధీర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం రైతులు ఇబ్బందులు



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఊట్కూరు గ్రామానికి చెందిన శాలిగౌరారంమండల బిఆర్ఎస్వి నాయకులు ఇంద్రకంటి రమేష్ ఆరోపించారు. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం రాశులు ఉన్నా కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోందని ఆయన అన్నారు. లారీలు సక్రమంగా రావడం లేదని, కాంటాలు సకాలంలో జరగడం లేదని తెలిపారు. ఒక లారీకి ₹5,000 నుండి ₹10,000 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయని విమర్శించారు. పంట వేసిన దగ్గర నుంచి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే వరకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని, ప్రతి గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొందని అన్నారు. రైతుల గౌరవం, భద్రత కాపాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వాలు, అధికారులు అందుబాటులో ఉండాలని ఇంద్రకంటి రమేష్ డిమాండ్ చేశారు.

# రేపు రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**అమాయకుడైన దళిత యువకుడు రాజేష్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పట్టన పెట్టుకుంది**

**జిల్లా మంత్రి ఉత్తం ఐకెపి కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి**

**కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణ యుగం : హరీష్ రావు**



**ప్రజా దీవెన,కోదాడ :** కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన స్థానిక గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పాల్గొని మాట్లాడాడకాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దే అధికారమని అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో

2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని తెలిపారుముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. పైగా కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు మాత్రం శూన్యమని ఎంజాయ్ చేశారు ముఖ్యంగాఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు రావడం లేదు. ఎస్సీ-ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదు గుర్తు చేశారు గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా ప్రశ్నించారు ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నారని గుర్తు చేశారు . కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైంది తెలిపారు. ప్రజలను మోసం చేసినప ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని జనం ఎదురుచూస్తున్నారరని. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారు. తెలిపారు కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు రైతుబంధు ఆపలేదు. ఆనాడు కరోనా సమయంలో 93 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొన్న ఘనత కేసీఆర్ గారిది. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని గొప్పలు చెప్పి.. ఇప్పటి వరకు కేవలం 17 లక్షల టన్నుల వడ్లను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కొన్నదని గుర్తుచేశారు కరోనా మనుషుల ప్రాణాలు తీస్తే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటోంది. ప్రతిక్షణం రైతులను ఏడిపిస్తోందని తెలిపారుయూరియా అమ్ముకోవడం చేతకాని ప్రభుత్వం.. మొన్నటి దాకా ఆన్లైన్ యాప్ లు పెట్టిందని, ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాల పైనే బ్యాన్ పెట్టి రైతులను గోస పెడుతోంది తెలిపారు అస్తమానం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి.. ఒక్కసారైనా ఏసీ రూములు వదిలి వడ్ల కల్లాల దగ్గరికి వచ్చి రైతుల కష్టాలు వినాలి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐకేపీ కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి.అమాయకుడైన బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్ ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పొట్టనబెట్టుకుందని మండిపడ్డాడు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యేలు కోదాడ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు మండల శాఖ గ్రామ శాఖ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వవైఫల్యాలు ఎత్తిచూపుతే ఎదురుదాడి చేస్తారా

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** కాం గ్రె స్ పార్టీ మోసాలను ప్రజలకు వివరి స్తున్నందుకే కేటీఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ నాయకులు విమర్శ లు చేస్తున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగ య్య ఆరోపించారు. గురువారం నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయం లో విలేఖ-రుల సమావేశం నిర్వ హించిన నకిరేకల్ మాజీ శాసన స భ్యులు చిరుమర్తి లింగయ్య మా ట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నా యకుల భాష చాలా దారుణంగా ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నాయకులపై పోలీసు యంత్రాంగం తో అక్రమ కేసులు బనాయిస్తు న్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిం దేమీ లేదన్నారు. మోసపూరిత మాటలు, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కి కూర్చుందని కాం గ్రెస్ పార్టీ వరంగల్ లో రైతు డిక్లరే షన్ పేరిట తెలంగాణ రైతులను మోసం చేశారనిఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తున్నందుకే కేటీఆర్, హరీష్ రావు లపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. భూకబ్జాలు, రౌడీ రాజకీయాలు, హత్యా రాజకీయాలు ప్రోత్సహించే ఎమ్మెల్యేలకు విప్ పదవులు ఇచ్చి వారిని కేవలంబిఆర్ఎస్ నాయకు లను విమర్శలు చేయాలనే సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులను దూషించడం, వారిపైన ఇష్టమొచ్చిన మాటలు మాట్లాడటమే విప్ ల పనితన స్వలాభం కోసం, తన రాజకీయ మనుగడ కోసం యువత జీవితాలను ఆగం చేసిన చరిత్ర వేముల వీరేశంద న్నారు. రాజకీయ భిక్ష పెట్టిన బిఆర్ఎస్ పార్టీ పైన కేటీఆర్ హరీష్ రావు లాంటి వారిపైన విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నోరుకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఉద్యమ నాయకుడు హరీశ్ రావును విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదని హరీష్ రావు లాంటి వ్యక్తుల గురించి మాట్లాడేటపుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. హరీశ్ రావు ని విమర్శిస్తే మంత్రి పదవి ఇస్తారన్న అపోహలో బీర్ల అయిలయ్య ఉన్నట్లు కనిపిస్తుందని బీర్ల అయిలయ్య భూ దందాల గురించి యాదగిరి గుట్ట ప్రాంత ప్రజలకు బాగా తెలుసుని సామాన్య ప్రజలను ఆసరాగా చేసుకొని నేడు వేల కోట్లకు పడగలెత్తిన అయిలయ్య బాగోతం ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నా రు. రియల్ ఎస్టేట్ కంపెనీల పేరిట యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల కుటుంబాలను రోడ్డున పడేసిన చరిత్ర బీర్ల అయిలయ్యదని 2023 ఎన్నికల అఫిడవిట్ లో కేవలం 30 ఎకరాలే ఉన్నట్లు చూపెట్టిన వ్యక్తికి రెండున్నరేళ్ల లో వందల ఎకరాల భూములు ఎక్కడి నుండి వచ్చాయిభూ భారతి రికార్డులో బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యుల పేరిట కేవలం మూడు గ్రామాల్లోనే 250 ఎకరాల భూమి ఆయనకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి భూ దందాల అయిలయ్య పైన ఈడి, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. నల్లగొండ జిల్లా పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బెదిరింపులు, భూ కబ్జాలలో నకిరేకల్ ఎమ్మెల్యే హస్తం ఉంది దీనిపైన పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిఆర్ఎస్ చెందిన పలువురు ప్రజాప్రతినిధు లు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బొల్లు ప్రసాదును పార్టీ నుండి తొలగించాలంటూ ఏకగ్రీవ తీర్మానం

**సిపిఐ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపణ**

**జిల్లా సిపిఐ నాయకులకు త్వరలోనే తీర్మాన లేఖను అందజేస్తాం '**



**ప్రజా దీవెన కోదాడ** మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మరబండ పాలెం గ్రామం లో కమ్యూనిస్టు పార్టీ కార్య కలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని సిపిఐ తమ్మర గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తెలిపారు గురువారం గ్రామంలోని స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో బోల్లు ప్రసాద్ ను సస్పెండ్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు గతంలో కోదాడ మండల సిపిఐ కార్యదర్శిగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులుగా పనిచేస్తున్న గ్రామానికి చెందిన బొల్లు ప్రసాదును సస్పెండ్ చేయాలంటూ సిపిఐ తమ్మర గ్రామ శాఖ తీర్మానం ప్రవేశపెట్టగా నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు ప్రసాదు గ్రామంలో ఉన్న సిపిఐ పార్టీ కార్యకలాపాలకువ్యతిరేకంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు అలాగే పార్టీ పేరుతో తాను ఇష్టాను రాజ్యంగా చందాలు వసూలు చేశాడని గత ఎన్నికల్లో పార్టీని ఓడించేందుకు వ్యతిరేకంగా పనిచేసే చేశాడని ఆరోపణలతో గ్రామ శాఖ పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించారు ఇలాంటి వారి నుండి పార్టీని రక్షించేందుకు సస్పెండ్ చేయాలని కోరారు తీర్మాన పత్రాన్ని గ్రామ శాఖ పార్టీ మండలశాఖ పార్టీకి అందజేశారు త్వరలో మండల పార్టీ నుండి జిల్లా నాయకులు కలిసి అందజేస్తామని తెలిపారు తమ్మర బండ పాలెం గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అల్వాల పురం గ్రామ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ, సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు రెండో వార్డ్ కౌన్సిలర్ రాయపూడి కాటమరాజు కొండా కోటేశ్వరరావు నిడిగొండ రామకృష్ణ బత్తినేని శ్రీనివాసరావు మల్లారెడ్డి గూడెం బాబు మేస్త్రి నిడికొండ శ్రీనివాసరావు అల్వాల గురవయ్య బొమ్మ కంటి రాంబాబు లక్ష్మీనర్స్, అల్వాల శ్రీను,నిడిగొండ రాంబాబు, పస్తం లింగయ్య , ఎల్లయ్య, శ్రీను, సద్దాం మధ్యాహ్నపు శ్రీను ,సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖలో 'ఏసీబీ' వేట

**రూ.3.5లక్షలతో పట్టుబడ్డ అ టవీఅధికారులు**



**ప్రజా దీవెన, భద్రాచలం:** అడవిని కాపాడాల్సిన అధికారులే అందిన కాడికి దండుకోవాలనుకున్నారు. రోడ్డు పనుల్లో జరిగిన చిన్న పొర పాటును సాకుగా చూపి లక్షల్లో డి మాండ్ చేశారు. చివరకు ఏసీబీ వ్యూహానికి చిక్కి అడ్డంగా బుక్క య్యారు. చర్ల మండలం పూసుగు ప్ప ప్రాంతంలో రోడ్డు పనులు జరు గుతున్న సమయంలో అనుకోకుం డా కొన్ని చెట్లు దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని పెద్దది చేసి కేసు నమో దు చేస్తామని భద్రాచలం అటవీ శా ఖ ఎఫ్.డి.ఓ (ఖీణా) సుజాత బె ది రింపులకు దిగారు. కేసు పెట్టకుం డా ఉండాలంటే అక్షరాలా రూ. 10 లక్షలు ఇచ్చుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు భరించలేక బాధితులు ఏసీబీని ఆశ్రయిం చా రు. ఈ క్రమంలో గురువారం భద్రా చలం కార్యాలయంలో రూ. 3.5 ల క్షలు లంచం తీసుకుంటుండగా ఏ సీబీ అధికారులు మెరుపు దాడి చే శారు. ఏసీబీ డి.ఎస్పీ వై. రమేష్ నే తృత్వంలోని బృందం ఎఫ్.డి.ఓ సుజాతతో పాటు, ఇందులో సహ కరించిన చర్ల ఇన్చార్జ్ డి.ఆర్.ఓ (ఙ=ా) కృష్ణయ్యను రెడ్ హ్యాండె డ్‌గా పట్టుకున్నారు. గతంలో కూ డా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి రూ. 3.5 ల క్ష ల లంచం తీసుకుంటూ పట్టుబడ టం గమనార్హం. వరుసఘటనలు అటవీ శాఖలో పేరుకుపో యిన అవినీతికి అద్దం పడుతున్నాయి. డి.ఎస్పీ వై. రమేష్ బృందం ఇద్దరు అధికారులు ఎఫ్.డి.ఓ సుజాత, డి ఆర్ఓ కృష్ణయ్యల వద్ద నుంచి రూ. 3,50,000 స్వాధీన పరచుకొని ఏ సీబీ ప్రస్తుతం ఏసీబీ అధికారులు కే సు నమోదు చేసి తదుపరి విచార ణ జరుపుతున్నారు. అటవీ శాఖ లో ఈ దెబ్బతో మిగిలిన అవినీతి తిమింగలాల్లో వణుకు మొదలైంది.

# చెరువు మట్టి కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం లోని వ్యవసాయ భూముల్లో భూసారాన్ని పెంచుకోవడానికి చెరువు మట్టి అవసరమున్న రైతులు తిరుమలగిరిలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తులను పరిశీలించి రైతుల అవసరాల మేరకు ఉచితంగా చెరువు మట్టి తీసుకెళ్లడానికి అనుమతి ఇస్తామని ఆయన తెలిపారు. ఇటుక బట్టీలకు అనుమతి లేకుండా మట్టి తీసుకెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు ఎమ్మెల్యే మందుల సామేలు రాక

**శాలిగౌరారం మండలం లో పలు ప్రారంభోత్సవాలు, పంపిణీ కార్యక్రమాలు**

**శాలిగౌరారం :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శుక్రవారం నాడు శాలిగౌరారం మండలం లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి తెలిపారు. ఉదయం 10:30 గంటలకు శాలిగౌరారం మండలం రామగిరి గ్రామంలో ఆకుల అనిత- శ్రీనివాస్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు శాలిగౌరారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఎదురుగా చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రంను ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటలకు శాలిగౌరారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శాలిగౌరారం మండలానికి చెందిన కళ్యాణ్ లక్ష్మి-షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తారని సమరం రెడ్డి తెలిపారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత బాలకృష్ణకు ఘన సన్మానం



**ప్రజా దీవెన,కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడే సందర్భంగా కోదాడ రూరల్ లైనింగ్ ఇన్స్పెక్టర్ నాదెండ్ల బాలకృష్ణకు శ్రమ శక్తి అవార్డు అందజేసిన సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం కోదాడ వారి ఆధ్వర్యంలో ఆస్క్ అధ్యక్షరాలు గణపవరం సర్పంచ్ బల్గూరి దుర్గా స్నేహ అధ్యక్షతన గురువారం పట్టణంలోని స్థానిక మండల సహకార కాలేజీలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నికల్ టిఎస్ ఆర్ జె సి కోచింగ్ సెంటర్లో నాదెళ్ల బాలకృష్ణ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి ఉద్యోగుల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, విశ్రాంతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు పాల్గొని అవార్డు గ్రహీత బాలకృష్ణను పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రావెల సీతారామయ్య మాట్లాడుతూసత్యమేవ జయతే సేవాసమితి ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతూ, విద్యుత్ శాఖలో రైతులకు, పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న నాదెళ్ల బాలకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు అందించడం ఎంతో ఆనందించదగిన విషయమని అన్నారు. విద్యార్థులు బాలకృష్ణ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్ రావు, బొడ్డు హుస్సేన్, అమరబోయిన వెంకటరత్నం, గంధం బుచ్చారావు మాతంగి సురేష్,,కనుకు. శ్రీకాంత్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్‌సీబీకి లఖ్‌నవూ ఝలక్

## మార్ష్ శతక మోత




లఖ్‌నవూ: డబుల్ హ్యాట్రిక్ పరాజయాలతో డీలా పడిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఖాతాలో ఉత్కంఠ విజయం. ఓపెనర్ మిచెల్ మార్ష్ (56 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్సర్లతో 111) తుఫాన్ శతకానికి తోడు బౌలర్లు సమష్టిగా రాణించారు. దీంతో వర్షప్రభావిత ఈ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై లఖ్‌నవూ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 9 పరుగుల తేడాతో నెగ్గింది. సరిగ్గా నెల రోజుల తర్వాత పంత్ సేన మూడో విజయం రుచి చూడడం గమనార్హం. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌కు పలుమార్లు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదించారు. ముందుగా లఖ్‌నవూ 3 వికెట్లకు 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 38), పంత్ (10 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 నాటౌట్) రాణించారు. ఛేదనలో బెంగళూరు లక్ష్యాన్ని 213 పరుగులుగా నిర్దేశించారు. అయితే, బెంగళరు 19 ఓవర్లలో 203/6 స్కోరుకే పరిమితమై ఓడింది. కెప్టెన్ రజత్ పటీదార్ (31 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సర్లతో 61), టిమ్ డేవిడ్ (17 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 40), దేవ్‌దత్ పడిక్కళ్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 34) ఫర్వాలేదనిపించారు. ప్రిన్స్ 3, షాబాజ్ 2 వికెట్లు తీశారు. మార్ష్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది.

### పటీదార్ పోరాడినా..:

భారీ ఛేదనలో ఆర్‌సీబీ ఇన్నింగ్స్ ఆశించిన రీతిలో సాగలేదు. ఓపెనర్లు బెథెల్ (4), విరాట్ కోహ్లీ (0) తొలి రెండు ఓవర్లలోనే వెనుదిరిగారు. అయితే కెప్టెన్ రజత్ పటీదార్, దేవ్‌దత్‌తో పాటు చివర్లో డేవిడ్ తమ ఆటతీరుతో విజయంపై ఆశలు రేకెత్తించారు. పవర్‌ప్లేలో 45/2 స్కోరుతో జట్టు వెనుకబడినా.. ఆ తర్వాత రజత్ వేగం పెంచాడు. ఏడో ఓవర్‌లో 6,4 బాదిన అతను దిగ్వేషను లక్ష్యంగా చేసుకుని 9వ ఓవర్‌లో రెండు సిక్సర్లతో జోరు చూపాడు. అలాగే మయాంక్ ఓవర్‌లోనూ రెండు సిక్సర్లతో 26 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. ఈ దశలో ఆర్‌సీబీ వైపు మ్యాచ్ మొగ్గు చూపింది. కానీ 11వ ఓవర్‌లో దేవ్‌దత్‌ను పేసర్ ప్రిన్స్ అవుట్ చేయడంతో మూడో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. జితేశ్ (1)ను కూడా ప్రిన్స్ అవుట్ చేయగా.. ఆ వెంటనే రజత్‌ను స్పిన్నర్ షాబాజ్ అవుట్ చేయడంతో ఆర్‌సీబీ లయ తప్పింది. అయితే డేవిడ్ భారీషాట్లకు లఖ్‌నవూ శిబిరంలో కాస్త ఆందోళన కనిపించింది. ఈస్థితిలో డేవిడ్‌ను షాబాజ్ 16వ ఓవర్‌లో అవుట్ చేశాడు. కానీ క్రునాల్ (28 నాటౌట్), షెఫర్డ్ (23 నాటౌట్) పట్టు వీడకపోవడంతో చివరి ఓవర్‌లో 20 పరుగులు అవసరమయ్యాయి. 6 బంతుల్లో దిగ్వేష్ 10 పరుగులే ఇవ్వడంతో లఖ్‌నవూ సంబరాల్లో మునిగింది.

### మార్ష్ వీరంగం

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మిచెల్ మార్ష్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఆర్‌సీబీ బౌలర్లను లక్ష్యంగా చేసుకొని బౌండరీలతో హోరెత్తించాడు. అతడికి తోడు నికోలస్ పూరన్, చివర్లో కెప్టెన్ పంత్ సహకరించడంతో లఖ్‌నవూ పటిష్ఠమైన స్కోరందుకుంది. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (17) ప్రేక్షక పాత్రకే పరిమితం కాగా.. మార్ష్ మాత్రం ఒంటి చేత్తో స్కోరును పరిగెత్తించాడు. ఏ బౌలర్‌నూ వదలకుండా ఎదురు దాడికి దిగి ఫోర్లు, సిక్సర్లతో చెలరేగడంతో 20 బంతుల్లోనే తన ఫాస్టెస్ట్ ఐపీఎల్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 68 పరుగులతో నిలిచింది. అప్పటికి అర్షిన్ చేసింది 8 పరుగులే. ఇక, రెండోసారి వర్షం అంతరాయం కలిగించాక, మ్యాచ్ ఆరంభమైన వెంటనే అర్షిన్‌ను క్రునాల్ అవుట్ చేశాడు. దీంతో తొలి వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మార్ష్ మాత్రం ధాటిని కొనసాగిస్తూ 14వ ఓవర్‌లో 4,4,4,6తో 49 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. అనంతరం మరోసారి వర్షంతో మ్యాచ్‌కు 25 నిమిషాల ఆటం కం ఏర్పడింది. అయితే మ్యాచ్ మొదలైన కాసేపటికే మార్ష్ సూపర్ షోకు హేజెల్‌వుడ్ బ్రేక్ వేశాడు. పూరన్‌తో రెండో వికెట్‌కు మార్ష్ 70 రన్స్ జోడించాడు. ఇక పంత్ వచ్చీ రాగానే బ్యాట్ ఝుళిపిస్తూ 17వ ఓవర్‌లో 4,4,6తో చెలరేగాడు. చివరి ఓవర్‌లో పూరన్ వెనుదిరిగినా.. పంత్ ఆఖరి 3 బంతులను 4,4,6గా మలిచి జట్టు స్కోరును 200 దాటించాడు.

### స్కోరుబోర్డు

లఖ్‌నవూ: మిచెల్ మార్ష్ (సి) బెథెల్ (బి) హాజెల్‌వుడ్ 111, అర్షిన్ (సి) పటీదార్ (బి) క్రునాల్ 17, పూరన్ (సి) క్రునాల్ (బి) రసిఖ్ 38, పంత్ (నాటౌట్) 32, మార్‌క్రమ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం: 19 ఓవర్లలో 209/3; వికెట్ల పతనం: 1-95, 2-165, 3-194; బౌలింగ్: భువనేశ్వర్ 4-0-34-0, హాజెల్‌వుడ్ 4-0-49-1, క్రునాల్ 4-0-31-1, రసిఖ్ 4-0-53-1, సుయాశ్ 2-0-21-0, షెఫర్డ్ 1-0-16-0.

బెంగళూరు: బెథెల్ (సి) ప్రిన్స్ (బి) షమి 4, కోహ్లీ (బి) ప్రిన్స్ 0, పడిక్కళ్ (సి అండ్ బి) ప్రిన్స్ 34, పటీదార్ (సి) మార్‌క్రమ్ (బి) షాబాజ్ 61, జితేశ్ (సి) పంత్ (బి) ప్రిన్స్ 1, డేవిడ్ (సి) దిగ్వేశ్ (బి) షాబాజ్ 40, క్రునాల్ (నాటౌట్) 28, షెఫర్డ్ (నాటౌట్) 23; ఎక్స్‌ట్రాలు: 12; మొత్తం: 19 ఓవర్లలో 203/6; వికెట్ల పతనం: 1-9, 2-9, 3-104, 4-106, 5-112, 6-158; బౌలింగ్: షమి 4-0-33-1, ప్రిన్స్ 4-0-33-3, యమాంక్ 4-0-50-0, దిగ్వేశ్ 4-0-50-0, షాబాజ్ 3-0-33-2.

## క్లారిటీ లేకుంటే టాప్ ప్లేయర్స్ ఉన్నా వేస్టే: రిషభ్ పంత్




క్లారిటీ లేకుండా క్రికెట్‌లో రాణించడం కష్టమని లక్నో సూపర్ జెయింట్స్(రూ+) కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. స్పష్టత లేనప్పుడు జట్టులో ఎంత పెద్ద ప్లేయర్లు ఉన్నా వృథానేనని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన రిషభ్ పంత్.. తమ జట్టును గాయాల బెడద వేధిస్తోందని తెలిపాడు. దాంతో తుది జట్టులో పలు మార్పులు చేశామని వెల్లడించాడు. 'మా జట్టులో కొందరు ఆటగాళ్లకు గాయాలయ్యాయి. అందుకే ఇంగ్లిస్ స్థానంలో అర్షిన్ కుల్కర్ణి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లిస్‌కు స్వల్ప గాయమైంది. మోహ్సిన్‌కు కూడా చిన్న గాయమైంది. దాంతో మణిమారన్ సిద్ధార్థ్ స్థానంలో షాబాజ్ అహ్మద్ బరిలోకి దిగాడు. మేం మరింత క్లారిటీతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. మేమంతా అగ్రశ్రేణి ఆటగాళ్లమని మాకు తెలుసు. కానీ కొన్నిసార్లు క్రికెట్‌లో స్పష్టత లోపించినప్పుడు ఇలా పరాజయాలు ఎదురవుతుంటాయి. కాబట్టి చాలా వరకు మేం స్పష్టత గురించి మాట్లాడుకుంటున్నాం. బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. కాబట్టి వీటిని పరిష్కరించి వచ్చే సీజన్ నాటికి సిద్ధమవుతామని ఆశిస్తున్నాం. టీ20 క్రికెట్‌లో స్థిరమైన వాతావరణం ఉండటం చాలా అవసరం. కానీ అదే సమయంలో మార్పులు అవసరమైనప్పుడు ఆ మార్పులు చేయగలగాలి. ఎందుకంటే ప్రతిసారీ ఒకే పని చేయడం వల్ల ఒకే రకమైన ఫలితం రాకపోవచ్చు. కాబట్టి కొన్నిసార్లు కొత్తగా ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రస్తుతం మేం ఉన్న స్థితిలో ప్రయోగాలు చేయడం తప్పేం కాదు. ఇది 180-190 స్కోరు వచ్చే వికెట్‌లా కనిపిస్తోంది. గతంలో జరిగిన చాలా మ్యాచ్‌ల కంటే ఇది మెరుగైన వికెట్.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. 'చిన్నస్వామి స్టేడియం తరహాలో ప్రేక్షకుల గోల లేకపోయినా.. ఇప్పటికీ సందడిగానే ఉంది. ఇది గట్టి ఉపరితలం అని నేను భావిస్తున్నా. ఇది నల్ల రేగడి నేల పిచ్. పైగా ఇక్కడ గత 4-5 మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. మేం ప్రత్యర్థిని వీలైనంత తక్కువ స్కోరుకు పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాం.గత మ్యాచ్ తర్వాత మాకు సుదీర్ఘ విరామం లభించింది. అందరూ మంచి మానసిక స్థితిలో కనిపిస్తున్నారు. ఆరు ఏడు రోజుల కష్టపడి చేసిన శిక్షణ తర్వాత మేం మళ్లీ కలిశాం. నేను చెప్పినట్లుగా.. టోర్నీ ఆసాంతం అందరూ బాగా రాణిస్తున్నారు. మేం ఈ గేమ్ కోసం ఎదురుచూస్తున్నాం. మేం పాత జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

## తండ్రైన సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ దంపతులు శుభవార్త చెప్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్‌కు చెందిన ఈ స్టార్ బ్యాటర్ తుదిజట్టు నుంచి పక్కకి తప్పుకోవడం పట్ల పెద్ద చర్చ జరిగింది. ఈ క్రమంలో ఆయన భార్య దేవిషా శెట్టిలకు పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిసి ముంబై ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. తన కుటుంబ అవసరాల కోసం సూర్యకుమార్ రాబోయే మ్యాచ్ నుంచి వైదొలగినట్లు తెలియడంతో ఫ్యాన్స్‌కు క్లారిటీ వచ్చింది. సూర్యకుమార్ కెరీర్ పరంగా చెప్పాలంటే 2026 ఎంతో గొప్పగా సాగింది. ఆయన కెప్టెన్సీలో టీమ్ఇండియా జట్టు టీ20 ప్రపంచకప్ లో విజేతగా నిలవగా.. ఇప్పుడు ఆయన భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆనందం రెట్టింపు అయ్యింది. మరోవైపు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సూర్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ రేసులో అతికష్టం మీద సాగుతోంది. 10 మ్యాచ్‌ల తర్వాత కేవలం ఆరు పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ముంబై ఇండియన్స్ నిలిచింది. ఈ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరాలంటే ఆడే ఇకపై లీగ్‌లో ఆడాల్సిన ప్రతి మ్యాచ్ తప్పక గెలవడంతో పాటు నెట్ రన్‌రేట్ కూడా మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉంది.అతని వ్యక్తిగత ఫామ్ ఏమాత్రం సంతృప్తికరంగా లేనప్పటికీ.. ఈ ఆటగాడికి 2026 ఏడాది అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఎందుకంటే, దాదాపు రెండు నెలల క్రితం మార్చి 8న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి, అతను కెప్టెన్‌గా వ్యవహరించి భారత్‌కు 2026 టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను అందించాడు. ఐపీఎల్ 2026లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సూర్యకుమార్ ఆశిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన 10 మ్యాచ్‌లలో అతను 19.50 సగటుతో, 145.52 స్ట్రైక్ రేట్‌తో కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆరోగ్య సమస్యల కారణంగా రెండు మ్యాచ్‌లకు ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా దూరమవ్వగా.. ఇప్పుడు సూర్య కుమార్ యాదవ్ కూడా ఆర్సీబీతో మ్యాచ్‌లో తప్పుకోవడంతో జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రా లేదా రోహిత్ శర్మ కెప్టెన్సీ వ్యవహరించే అవకాశం ఉంది.

# 'టాప్' లేపిన సన్ రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ దుమ్ము రేపింది. బుధవారం టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 33 పరుగులతో ఘనవిజయం సాధించింది. దీంతో తొలిసారిగా టోర్నీలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అంతకుముందు స్థానిక హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 69, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అనుకున్న స్థాయిలో రాణించలేకపోయింది. ఓవర్లన్నీ ఆడిన పంజాబ్ .. 7 వికెట్లకు 202 పరుగులు చేసి, ఓడిపోయింది. వన్ డౌన్ బ్యాటర్ కూపర్ కాన్లీ సూపర్బ్ సెంచరీ (59 బంతుల్లో 107 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో పాట్ కమిన్స్, శివాంగ్ కుమార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఏడు విజయాలతో టేబుల్ టాప్ ప్లేస్ ను సన్ రైజర్స్ దక్కించుకుంది. మరోవైపు పంజాబ్ కు ఇది వరుసగా మూడో ఓటమి కావడం విశేషం. గురువారం జరిగే మ్యాచ్ లో రాయల్ చాలేంజర్స్ బెంగళూరుతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ స్కోరుతో బరిలోకి దిగిన పంజాబ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న ప్రియాంశ్ ఆర్య (1) తొలి ఓవర్లోనే ఔట్ కావడం షాకింగ్ గా మారింది. తర్వాతి ఓవర్ లోనే మరో విధ్వంసక ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ (3) కూడా వెనుదిరగడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. ఈ సీజన్ లో వీరిద్దరూ మెరుపు ఆరంభాలను ఇస్తూ, రాణిస్తున్నారు. అయితే వరుస బంతుల్లో వీరిద్దరూ వెనుదిరగడంతో పంజాబ్ కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5)ను ఇషాన్ మలింగా బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత మార్కస్ స్టొయినిస్ (28) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే శివాంగ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి, కీపర్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. మరోవైపు నాలుగు వికెట్లు పడినా, కాన్నోలీ ఏమాత్రం వెనుకంజ వేయలేదు. చకచకా పరుగులు సాధిస్తూ, వేగంగా ఆడాడు. దీంతో పవర్ ప్లేలో 57 పరుగులు వచ్చాయి. సూర్యాంశ్ షెడ్గే (25) తనకు మంచి సహకారం అందించాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 47 పరుగులు



జోడించడంతో పంజాబ్ కాస్త కోలుకున్నట్లు అయింది. ఈ దశలో 34 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన కాన్నోలీ, అన్ స్టాపబుల్ గా అనిపించాడు. మరోవైపు షెడ్గే ఔటైన తర్వాత శశాంక్ సింగ్ (4), మార్కో యన్సెన్ (19) విఫలమైనా తను మాత్రం చివరికంటా నిలిచాడు. ఈక్రమంలో 57 బంతుల్లో సెంచరీని కంప్లీట్ చేసుకున్నాడు. అతని పోరాటంతో పంజాబ్ రన్ రేట్ పడిపోకుండా ఓటమి పాలైంది. ఇక చక్కగా బౌలింగ్ చేసిన సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# చరిత్ర సృష్టించిన కనోలి

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓడిపోయినా ఆ జట్టు యువ సంచలనం కూపర్ కనోలి అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. భారీ లక్ష్య ఛేదనలో మరో ఎండ్?లో సహకారం లేకున్నా పోరాటపటిమతో ఆత్మవిశ్వాసం ప్రదర్శించాడు. ఈ క్రమంలోనే శతకం బాదేశాడు. దీంతో కనోలి ఐపీఎల్?లో అద్భుతమైన రికార్డు నెలకొల్పాడు. అతడి తాజా సెంచరీతో 10ఏళ్ల రికార్డు బ్రేక్ అయ్యింది. 22 ఏళ్ల కనోలి ఈ మ్యాచ్?లో వన్ డౌన్?లో బ్యాటింగ్?కు దిగాడు. మొత్తం 59 బంతుల్లో 107 పరుగులు చేసి నాటౌట్?గా నిలిచాడు. ఇందులో 8 సిక్స్?లు1 7 ఫోర్లు ఉండడం విశేషం. దీంతో కనోలి 19ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో సెంచరీ నమోదు చేసిన అతిపిన్న విదేశీ ఆటగాడిగా అరుదైన రికార్డు కొట్టాడు. ఈ సెంచరీ నమోదు చేసే నాటికి కనోలి వయసు 22 ఏళ్ల 257 రోజులు. ఈ మ్యాచ్?కు ముందు ఈ రికార్డు సౌతాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డి కాక్ పేరిట ఉండేది. అతడు 2016లో దిల్లీ డేర్?డెవిల్స్?కు ప్రాతినిధ్యం వహిస్తూ, ఆర్సీబీపై సెంచరీ బాదాడు. ఆ రోజుకి డికాక్ వయసు 23ఏళ్ల 122 రోజులు. గత 10ఏళ్లుగా ఈ రికార్డు అతడి పేరిటే కొనసాగుతూ వస్తోంది. తాజా మ్యాచ్?తో కనోలి ఆ రికార్డు బద్దలుకొట్టాడు.అలాగే ఈ మ్యాచ్?తో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును కూడా కనోలి బ్రేక్ చేశాడు. ఐపీఎల్?లో పంజాబ్?కు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన రెండో బ్యాటర్?గా కనోలి నిలిచాడు. ఈ క్రమంలో అతడు క్రిస్ గేల్ (104 పరుగులు జం సన్?రైజర్స్, 2018లో) ను అధిగమించాడు. ఈ లిస్ట్?లో పాల్ పాల్డాటీ టాప్?లో ఉన్నాడు. అతడు 2011లో చెన్నై సూపర్ కింగ్స్?పై 120 రన్స్ చేశాడు. ఇక రెండో స్థానంలో కనోని ఉండగా, ఆ



తర్వాత ఈ లిస్ట్?లో వరుసగా డేవిడ్ మిల్లర్ (101), హషీమ్ ఆమ్లా (100), మయంక్ అగర్వాల్ (100) ఉన్నారు.కాగా, పంజాబ్ కింగ్స్ తరఫున 22ఏళ్లకే సెంచరీ బాదిన రెండో బ్యాటర్?గా కనోలి నిలిచాడు. అతడి కంటే ముందు ప్రభ్?సిమ్రన్ సింగ్ ఈ ఫీట్ సాధించాడు. ప్రభ్?సిమ్రన్ 2023 ఎడిషన్?లో దిల్లీ క్యాపిటల్స్‌పై సెంచరీ చేశాడు. అలాగే ఇదే ఏజ్?లో పంజాబ్ కింగ్స్? తరఫున సింగిల్ ఎడిషన్?లో అత్యధిక సిక్స్?లు బాదిన ఆటగాడిగానూ రికార్డు కొట్టాడు. ఈ మ్యాచ్?లో కనోలి 8 సిక్స్?లు బాదాడు. ఇదివరకు కూడా ఈ రికార్డు కనోలి పేరిటే ఉంది. ఇదే సీజన్?లో లఖ్?నవూతో మ్యాచ్?లో 7 సిక్స్?లు కొట్టాడు.



## బాలయ్య కోసం హిందీ బ్యూటీ

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ NBK111పై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీర సింహారెడ్డి తర్వాత ఆ ఇద్దరి కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన స్పెషల్ సాంగ్ వార్త ఇప్పుడు నందమూరి అభిమానుల్లో మరింత హైప్ పెంచుతోంది. చిత్రంలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీని తీసుకున్నట్లు సమాచారం. రాక్ స్టార్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న నర్గీస్, ఇటీవల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీలో కూడా కనిపించారు. ఇప్పుడు బాలయ్య సరసన ఐటెం సాంగ్ చేయడానికి సిద్ధమవడం ఆసక్తికరంగా మారింది. సమాచారం ప్రకారం, ఆ స్పెషల్ సాంగ్ షూటింగ్ ను హైదరాబాద్ లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్ లో మే 8 నుంచి ప్రారంభించనున్నారట. బాలయ్య మాస్ స్టెప్పులు, నర్గీస్ ఫక్రీ గ్లామర్ కలిస్తే ఆ పాట థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ కు ఎప్పుడూ ప్రత్యేకమైన క్రేజ్ ఉండటంతో ఆ పాటపై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకుడు గోపీచంద్ మలినేని గతంలో వీరసింహారెడ్డిలో కూడా ప్రత్యేక పాటను గ్రాండ్ గా తెరకెక్కించి ఆకట్టుకున్నారు. ఈసారి మరింత స్టైలిష్ గా, మాస్ ఆడియన్స్ ను టార్గెట్ చేస్తూ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సంగీత దర్శకుడు తమన్ పాటకు హై ఎనర్జీ బీట్ సిద్ధం చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇక హీరోయిన్ విషయంలో కూడా పలు మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. మొదట ఆ చిత్రంలో హీరోయిన్ గా నయనతారను అధికారికంగా ప్రకటించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కు మంచి స్పందన వచ్చింది.

## రష్మిక మందన్న కొత్త రికార్డుపై కన్ను!

హీరోయిన్ల కెరీర్ పెళ్లి తర్వాత ముగిసిపోతుందనే? ఆలోచనలు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. ముఖ్యంగా సౌత్ హీరోయిన్లు పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్ వంటి పెద్ద మార్కెట్‌లో జెండా పాతడం కొత్త ట్రెండ్‌గా మారింది. -జవాన్-- సినిమాతో నయనతార సృష్టించిన రికార్డులే దీనికి నిదర్శనం. ఇప్పుడు అదే బాటలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. రష్మిక మందన్న - విజయ్ దేవరకొండ ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రష్మిక నటిస్తోన్న మొదటి బాలీవుడ్ చిత్రం కావడంతో -కాక్టెయిల్ 2- పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

జూన్ 19న విడుదలవుతున్న ఈ సినిమాతో రష్మిక హిందీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో? అన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో దీపికా పదుకొనేకు మంచి బ్రేక్ ఇచ్చిన -కాక్టెయిల్- ఫ్రాంచైజీలో రష్మిక భాగం కావడం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్ గా మారుతుంది.నయనతార పెళ్లి తర్వాత షారుఖ్ ఖాన్ సరసన నటించి(జవాన్) సెన్సేషన్ సృష్టించినట్లుగానే రష్మిక కూడా ఈ సీక్వెల్‌లో షాహిద్ కపూర్, కృతి సనన్ వంటి స్టార్లతో స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. పెళ్లి అనేది ఒక నటి సృజనాత్మకతకు అడ్డంకి కాదని నిరూపించడానికి ఆమె ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా రష్మికలోని టాలెంట్‌ను గుర్తించి ఆమెకు వైవిధ్యమైన పాత్రలను ఆఫర్ చేస్తున్నారు. -కాక్టెయిల్ 2- చిత్రంలో రష్మిక పాత్ర ఎంతో గ్లామరస్‌గా, ఎమోషనల్‌గా ఉండబోతోందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత ఆమెలో వచ్చిన ఆ కొత్త వెలుగు , పరిణతి వెండితెరపై మ్యాజిక్ చేస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ సినిమా హిట్టయితే? పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్‌లో అత్యధిక రెమ్యూనరేషన్ అందుకునే సౌత్ హీరోయిన్ల జాబితాలో ఆమె అగ్రస్థానానికి చేరుకుంటుంది.



## కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.






## ఓటిటిలోకి తిమ్మరాజుపల్లి టీవీ

హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొ÷-టటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అన్నది మిగిలిన కథ.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA